నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
02.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
20 మార్చి 2024
పేజీలు 8

**కట్లస్ ఎక్స్‌ప్రెస్**

ఫిబ్రవరి 26 నుంచి మార్చి 8 వరకు కట్లస్ ఎక్స్‌ప్రెస్‌ను జిబౌటీ, సీషెల్స్ దేశాల్లో నిర్వహించారు. ఇది బహుళ దేశాల విన్యాసం.
**డెవిన్:** అమెరికా కేంద్రంగా పనిచేసే కాగ్నిషన్ అనే సంస్థ డెవిన్ పేరుతో కృత్రిమ మేధ చాట్‌బాట్‌ను రూపొందించింది. స్వయం చాలకంగా పనిచేసే ఒక కృత్రిమ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా దీన్ని చెప్పొచ్చు.

# ‘గ్రీన్ ఫ్యూయల్’ అని దేన్ని పిలుస్తారు?



1. **పర్యావరణ వ్యవస్థ (ఎకోసిస్టమ్) అనే పదాన్ని ఎవరు ప్రతిపాదించారు?**
1) రీటర్ 2) ఓడం
3) ఎర్నెస్ట్ హేకెల్ 4) టాన్స్లే

2. **భారతదేశంలో జీవవైవిధ్య చట్టాన్ని ఏ సంవత్సరంలో చేశారు?**
1) 2002, అక్టోబర్ 1
2) 1999, మార్చి 1
3) 1980, నవంబర్ 3
4) 1972, ఏప్రిల్ 3

3. **సుస్థిరాభివృద్ధి కోసం 2030 ఎజెండాలోని కింది లక్ష్యాల్లో ఏది సమగ్రమైన, సమాన మైన, నాణ్యమైన విద్య, అందరికీ జీవితకాల అభ్యాస అవకాశాలను ప్రోత్సహిస్తుంది?**
1) లక్ష్యం-3 2) లక్ష్యం-4
3) లక్ష్యం-5 4) లక్ష్యం-6

4. **జతపర్చండి?**
ఎ. సుస్థిరాభివృద్ధి లక్ష్యం-2.2
1. ప్రపంచ ప్రసూతి మరణాల నిష్పత్తిని ప్రతి 1,00,000 సజీవ జననాలకు 70 కంటే తక్కువకు తగ్గించడం
బి. సుస్థిరాభివృద్ధి లక్ష్యం 3.1
2. లైంగిక, పునరుత్పత్తి, ఆరోగ్య సంరక్షణ సేవలకు సార్వత్రిక ప్రాప్యతను నిర్ధారించడం
సి. సుస్థిరాభివృద్ధి లక్ష్యం 3.3
3. అన్ని రకాల పోషకాహార లోపాలకు స్వస్తి
డి. సుస్థిరాభివృద్ధి లక్ష్యం 3.7
4. ఎయిడ్స్, క్షయ, మలేరియా, నిర్లక్ష్యం చేసిన ఉష్ణమండల అంటువ్యాధులను అంతం చేయడం
1) ఎ-2, బి-1, సి-4, డి-3
2) ఎ-3, బి-1, సి-4, డి-2
3) ఎ-3, బి-1, సి-2, డి-4
4) ఎ-3, బి-4, సి-1, డి-2

5. **కింది వాటిలో గ్రీన్‌హౌస్ వాయువు?**
ఎ. సల్ఫర్ డై ఆక్సైడ్
బి. కార్బన్ డై ఆక్సైడ్
1) ఎ 2) బి 3) ఎ, బి
4) ఎ, బి సరికాదు

6. **అటవీ నిర్మూలన పర్యవసానానికి సంబంధించి కింది వాటిలో సరైనది ఏది?**
ఎ. నేల కోత బి. ఎడారీకరణ
1) ఎ 2) బి 3) ఎ, బి
4) ఎ కాని లేదా బి కాని

7. **గ్రీన్‌హౌస్ ఎఫెక్టుకు సంబంధించి కింది వాటిలో ఏది(వి) సరైనది(వి)?**
ఎ. ఇది సహజంగా సంభవించే దృగ్విషయం, ఇది భూమి ఉపరితల, వాతావరణం వేడికి బాధ్యత వహిస్తుంది
బి. నీటి వ్యవస్థలో జీవక్షీణత్వ పదార్థం అధికంగా పేరుకుపోవడం వల్ల ఇది సంభవిస్తుంది
1) ఎ 2) బి 3) ఎ, బి
4) ఎ, బి సరికాదు

8. **భారతీయ వన్యప్రాణి (రక్షణ) చట్టం ఎప్పుడు అమలయ్యింది?**
1) 1964 2) 1968
3) 1972 4) 1976

9. **దేశంలో నీటి (కాలుష్య నివారణ, నియంత్రణ) చట్టం ఎప్పుడు అమలయ్యింది?**
1) 1964 2) 1974
3) 1984 4) 1994

10. **1989లో అమల్లోకి వచ్చిన మాంట్రియల్ ప్రొటోకాల్ కింది వాటిలో దేనితో ముడిపడి ఉంది?**
1) పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని నియంత్రించడం
2) గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాలను నియంత్రించడం
3) డీవోటీ వినియోగాన్ని నియంత్రించడానికి
4) ఓజోన్‌ను క్షీణింపజేసే పదార్థాల ఉద్గారాలను నియంత్రించడానికి

11. **దేశంలోని జాతీయ అటవీ విధానం (1988) మైదాన ప్రాంతాలకు ఎంత శాతం అటవీ విస్తీర్ణాన్ని సిఫారసు చేసింది?**
1) 33 2) 37 3) 63 4) 67

12. **కింది వాటిలో నీటి కాలుష్యం అనే పదాన్ని దేన్ని కవర్ చేయడానికి ఉపయోగిస్తారు?**
ఎ. నీటి వనరుల్లో అవాంఛనీయ పదార్థాల చేరిక
బి. నీటి వనరుల నుంచి కావాల్సిన పదార్థాల తొలగింపు
సి. నీటి వనరుల ఉష్ణోగ్రతలో మార్పు
1) ఎ, బి 2) ఎ, సి
3) బి, సి 4) ఎ, బి, సి

13. **కింది చట్టాల్లో శబ్దాన్ని వాయు కాలుష్య కారకంగా చేర్చడానికి సవరించబడినది ఏది?**
1) అటవీ (సంరక్షణ) చట్టం
2) పర్యావరణ (రక్షణ) చట్టం
3) వాయు (కాలుష్య నివారణ, నియంత్రణ) చట్టం
4) వన్యప్రాణి (రక్షణ) చట్టం

14. **కింది సంఘటనలను మొదటి నుంచి చివరి వరకు కాలక్రమానుసారంగా అమర్చండి?**
ఎ. క్లీన్ గంగ కోసం జాతీయ మిషన్‌ను ప్రారంభించారు
బి. వాయు (కాలుష్య నివారణ, నియంత్రణ) చట్టం అమల్లోకి వచ్చింది
సి. గంగా కార్యాచరణ ప్రణాళికను ప్రారంభించారు
1) బి, ఎ, సి 2) బి, సి, ఎ
3) సి, ఎ, బి 4) సి, బి, ఎ

15. **కింది వాటిలో బయోమాగ్నిఫికేషన్‌కు సంబంధించి సరైనది ఏది?**
ఎ. ఇది వరుస పోషక స్థాయిల్లో విషపూరిత సాంద్రత పెరుగుదలను సూచిస్తుంది
బి. ఈ దృగ్విషయం పాదరసం, డీడీటీకి ప్రసిద్ధి చెందింది
1) ఎ 2) బి 3) ఎ, బి
4) ఎ, బి సరికాదు

16. **కింది వాటిలో ఎలక్ట్రానిక్ వ్యర్థాల (ఈ-వేస్ట్)కు సంబంధించి సరైనది/వి ఏది/ఏవి?**
ఎ. ఈ-వ్యర్థాలు పల్లపు ప్రదేశాల్లో పూడ్చివేస్తారు లేదా కాల్చివేస్తారు
బి. అభివృద్ధి చెందిన దేశాల్లో ఉత్పత్తి అయ్యే ఈ-వ్యర్థాలు అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఎగుమతి చేస్తారు
1) ఎ 2) బి 3) ఎ, బి
4) ఎ, బి సరికాదు

17. **కింది వాటిలో క్యోటో ప్రొటోకాల్ దేనికి సంబంధించింది?**
1) ఓజోన్ క్షీణత పదార్థాల ఉద్గారాలను నియంత్రించడం
2) గ్రీన్‌హౌస్ వాయువుల విడుదలను తగ్గించడం
3) సహజ వనరులు, వారసత్వాన్ని పరిరక్షించడం
4) సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్సహించడం

18. **కింది వాటిలో ప్రధాన ప్రాథమిక కాలుష్య కారకం కానిది ఏది?**
1) నైట్రోజన్ ఆక్సైడ్లు
2) సిల్వర్ ఆక్సైడ్
3) కార్బన్ మోనాక్సైడ్
4) సల్ఫర్ ఆక్సైడ్

19. **కింది వాయువుల్లో గ్రీన్‌హౌస్ వాయువు కానిది ఏది?**
1) కార్బన్ డై ఆక్సైడ్
2) కార్బన్ మోనాక్సైడ్
3) మీథేన్ 4) నైట్రస్ ఆక్సైడ్

20. **అటవీ నిర్మూలన గురించి సరైన వాక్యాలను గుర్తించండి?**
ఎ. అటవీ భూభాగాన్ని ఉద్దేశ పూర్వకంగా తొలగించడాన్ని అటవీ నిర్మూలన అంటారు
బి. వ్యవసాయం, జంతువుల మేత, నిర్మాణం, ఉత్పత్తి, ఇంధనం కోసం కలపను పొందేందుకు అడవులను నరికేస్తున్నారు
సి. ప్రపంచ వ్యాప్తంగా అటవీ నిర్మూలన భూభాగాన్ని గణనీయంగా మార్చింది
1) ఎ, బి 2) ఎ, సి
3) సి 4) ఎ, బి, సి

21. **స్ట్రాటో ఆవరణంలో ఓజోన్ క్షీణత గురించి సరైన వాక్యాలను గుర్తించండి?**
ఎ. స్ట్రాటో ఆవరణం వాతావరణం రెండో పొర. ఇది దాని దిగువన పొరైన ట్రోపోస్పియర్‌పై ఉంది
బి. స్ట్రాటో ఆవరణంలోని ఓజోన్ సాంద్రతలు సహజంగా వాతావరణంలో మార్పులు, సూర్యుడు విడుదల చేసే శక్తి పరిమాణం, పెద్ద అగ్నిపర్వత విస్ఫోటనాలకు ప్రతిచర్యగా మారుతాయి
1) ఎ 2) బి 3) ఎ, బి
4) ఎ కాని లేదా బి కాని ఏదీకాదు

22. **కింది వాటిలో ఏది ఆర్థిక విధానం లక్ష్యం కాదు?**
1) ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం
2) ఆదాయం, సంపద అసమానతలను పెంచడం
3) ఉపాధి అవకాశాలు కల్పించడం
4) చెల్లింపుల బ్యాలెన్స్ లోటును సరిచేయడం

23. **వ్యవసాయ రసాయనాల ప్రభావాలకు సంబంధించి కింది వాటిలో సరైనది?**
ఎ. పంట ఉత్పత్తిని పెంపొందించడానికి అసేంద్రీయ ఎరువులు, పురుగు మందుల వాడకం అనేక రెట్లు పెరిగింది
బి. ఇవి నేల పర్యావరణ వ్యవస్థలోని లక్ష్యం కాని జీవులకు కూడా విషపూరితమైనవి
1) ఎ 2) బి 3) ఎ, బి
4) ఎ, బి సరికాదు

24. **కింది వాటిలో ఏది వాయు కాలుష్య కారకం కాదు?**
1) సల్ఫర్ ఆక్సైడ్లు 2) హైడ్రోకార్బన్లు
3) ఓజోన్ 4) పొగలు

25. **‘గ్రీన్ ఫ్యూయల్’ అని దేన్ని పిలుస్తారు?**
1) ప్లాస్టిక్ వ్యర్థాలతో లభించే ఇంధనం అధిక ఆక్టేన్ రేటింగ్‌ను కలిగి ఉంటుంది. ఇది సీసంను కలిగి ఉంటుంది, దీన్ని గ్రీన్ ఇంధనం అని పిలుస్తారు
2) ప్లాస్టిక్ వ్యర్థాలతో లభించే ఇంధనం తక్కువ ఆక్టేన్ రేటింగ్‌ను కలిగి ఉంటుంది. ఇది సీసంను కలిగి ఉంటుంది, దీన్ని గ్రీన్ ఇంధనం అని పిలుస్తారు
3) ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి లభించే ఇంధనం అధిక ఆక్టేన్ రేటింగ్‌ను కలిగి ఉంటుంది. ఇందులో సీసం ఉండదు, దీన్ని గ్రీన్ ఇంధనం అంటారు
4) ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి లభించే ఇంధనం తక్కువ ఆక్టేన్ రేటింగ్‌ను కలిగి ఉంటుంది. ఇందులో సీసం ఉండదు, దీన్ని గ్రీన్ ఇంధనం అంటారు

26. **గంగా కార్యాచరణ ప్రణాళికను ఎప్పుడు ప్రారంభించారు?**
1) 1978 2) 1981
3) 1985 4) 1989

27. **కింది వాటిలో అటవీ నిర్మూలన పరిణామాలు ఏవి?**
ఎ. ఇది వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్ సాంద్రతను పెంచుతుంది
బి. ఇది జీవవైవిధ్య నష్టాన్ని కలిగిస్తుంది
సి. ఇది హైడ్రోలాజిక్ చక్రానికి భంగం కలిగిస్తుంది
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

28. **పారిశ్రామిక వ్యర్థాలకు సంబంధించి కింది వాటిలో సరైనది?**
ఎ. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు జిప్సం ఉత్పత్తి చేస్తాయి
బి. థర్మల్ పవర్ ప్లాంట్లు జీవక్షీణత్య వ్యర్థాలను ఉత్పత్తి చేస్తాయి
1) ఎ 2) బి 3) ఎ, బి
4) ఎ కాని లేదా బి కాని కాదు

29. **పర్యావరణానికి సంబంధించి SMOG అనే పదానికి నిర్వచనం ....**
1) ఓజోన్, స్మోక్ 2) సాండ్, ఫాగ్
3) సాండ్, ఓజోన్ 4) స్మోక్, ఫాగ్

30. **కింది వాటిలో అడవుల నరికివేత/ అడవుల నిర్మూలనకు సంబంధించి సరైన ప్రవచనాన్ని గుర్తించండి?**
1) వ్యవసాయ భూములు అటవీ భూములుగా మార్చబడతాయి
2) జీవ వైవిధ్యం కోల్పోవడం జరుగుతుంది
3) నేల కోత (భూ క్షయం)పై ఎలాంటి ప్రభావం ఉండదు
4) పైవీ కావు

31. **2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో మహిళల అక్షరాస్యత శాతం?**
1) 80.89 2) 73
3) 57.99 4) 60

32. **ఒక సంవత్సర కాలంలో దేశీయంగా ఉత్పత్తి అయిన వస్తుసేవల మొత్తం?**
1) స్థూల దేశీయోత్పత్తి
2) స్థూల జాతీయోత్పత్తి
3) నికర జాతీయోత్పత్తి
4) మానవాభివృద్ధి సూచిక

33. **ఫ్యాక్టర్ కాస్ట్ ప్రకారం జాతీయ ఆదాయం అంటే?**
1) జాతీయ ఆదాయం మార్కెట్ ధరల్లో- పరోక్ష పన్నులు+సబ్సిడీలు
2) జాతీయ ఆదాయం మార్కెట్ ధరల్లో+ పరోక్ష పన్నులు+సబ్సిడీలు
3) జాతీయ ఆదాయం మార్కెట్ ధరల్లో- సబ్సిడీలు+పరోక్ష పన్నులు
4) జాతీయ ఆదాయం మార్కెట్ ధరల్లో- సబ్సిడీలు-పరోక్ష పన్నులు

34. **లలిత్ భార్గవ కమిటీ దేనిపై సమీక్షించింది?**
1) ఆదాయ, వ్యయాలపై
2) నీటిపారుదలపై
3) భూ సంస్కరణలపై
4) పారిశ్రామికాభివృద్ధిపై

35. **స్త్రీ నిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ దేని అభివృద్ధిపై ముందుకు వచ్చింది?**
1) పాల ఉత్పత్తులు 2) గుడ్ల ఉత్పత్తి
3) చేపల పెంపకం
4) కూరగాయల పెంపకం

36. **2019-20 ప్రకారం అన్ని రకాల పనితీరుల ఆధారంగా మంచి పనితీరు ప్రదర్శించిన మూడు రాష్ట్రాలు ఏవి?**
1) కేరళ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
2) గుజరాత్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్
3) కేరళ, గుజరాత్, కర్ణాటక
4) కేరళ, తమిళనాడు, తెలంగాణ

37. **‘ప్రస్తుత అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూ రాబోయే తరాల అభివృద్ధికి, వారి అవసరాలకు ఆటంకం కలిగించకుండా జరిగే అభివృద్ధినే స్థిరాభివృద్ధి అంటారు’. ఈ నిర్వచనం ఎవరిది?**
1) బ్రట్‌ల్యాండ్ రిపోర్ట్ (1987)- వరల్డ్ కమిషన్
2) పరిశోధన పత్రం డేవిడ్ పియర్స్, గిల్స్ అట్కిన్సన్-1993 (సెంటర్ ఫర్ సోషల్ అండ్ ఎకనామిక్ రీసెర్చ్ ఆన్ గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్)
3) ‘అభివృద్ధికి ఆవల: ఆర్థిక స్థిరాభివృద్ధి’ హెర్మన్ డాలీ, 1996
4) జాన్ హ్యాట్రిక్, పరిశోధన పత్రం 1977

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-2, | 2-1, | 3-2, | 4-2, |
| 5-2, | 6-3, | 7-1, | 8-3, |
| 9-2, | 10-4, | 11-1, | 12-4, |
| 13-3, | 14-2, | 15-3, | 16-3, |
| 17-2, | 18-2, | 19-2, | 20-4, |
| 21-3, | 22-2, | 23-3, | 24-4, |
| 25-3, | 26-3, | 27-4, | 28-4, |
| 29-4, | 30-2, | 31-3, | 32-1, |
| 33-1, | 34-1, | 35-1, | 36-4, |
| 37-1. | | | |

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

